# థర్డ్ మిల్ ఇన్స్టిట్యూట్

## చిన్న సమూహ బైబిలు అధ్యయనము బ్యాడ్జ్ ను సిద్ధపరచుట

*క్రీస్తు యేసునందుంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను బాల్యమునుండి నీ వెరుగుదువు గనుక, నీవు నేర్చుకొని రూఢియని తెలిసికొన్నవి యెవరివలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని, వాటియందు నిలుకడగా ఉండుము. దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది.* 2 తిమోతి 3:14-17

*క్రీస్తు అనుగ్రహించు సమాధానము మీ హృదయములలో ఏలుచుండ నియ్యుడి; ఇందుకొరకే మీరొక్క శరీరముగా పిలువబడితిరి; మరియు కృతజ్ఞులై యుండుడి.* కొలస్సయులకు 3:15.

*నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది.* కీర్తనలు 119:105

దేవుని వాక్యము అమూల్యమైన బహుమానమైయున్నది. ఇది ఆయన హృదయమును, ఆయన వాగ్దానములను, ఆయన చిత్తమును, అన్నిటి కంటే ముఖ్యంగా, ఆయన కుమారుని మనకు చూపుతుంది. లేఖనములోని ప్రతి వాక్యము మన గొప్ప అవసరతను మరియు మన మహా గొప్ప రక్షకుని చూపుతుంది. చిన్న సమూహ బైబిల్ అధ్యయన నేపథ్యములో మనం దేవుని వాక్యమును బోధించినప్పుడు, మన సమూహ సభ్యులు దేవునిని గురించి మరియు ఆయన మన కొరకు చేసిన కార్యములను గురించి ఆశ్చర్యపోతూ తిరిగివెళ్లాలి.

### గుర్తింపులోని విషయములు:

1. **మీ హృదయమును సిద్ధపరచుకోండి** - మీ సమూహము కొరకు ప్రార్థనలో సమయం గడపండి. మీరు అధ్యయనమునకు నాయకత్వం వహించుచుండగా మిమ్మును నడిపించమని దేవుని కోరండి. అధ్యయనం చేయుటకు ప్రార్థనాపూర్వకముగా ఒక అంశమును లేక వాక్యభాగమును ఎంపిక చేసుకోండి.
2. **మీ మనస్సును సిద్ధపరచుకోండి** - మీరు ఎన్నుకున్న వాక్యభాగమును జాగ్రత్తగా అధ్యయనం చేయండి.

3. **మీ పాఠమును సిద్ధపరచండి.** – మీ వాక్యభాగ అధ్యయనము ఆధారంగా ఒక పాఠమును సృష్టించండి.

## చర్చాంశములు:

*దేవుని వాక్య అధ్యయనము కొరకు మీ హృదయమును సిద్ధపరచి, ఒక వాక్యభాగమును ఎంపిక చేసుకోండి*

1. మీరు దేవుని వాక్యమును అధ్యయనం చేయుటకు లేక బోధించుటకు ముందు మీ హృదయమును ఏ విధములుగా సిద్ధపరచుకోగలరు? కీర్తనలు 139:23, కీర్తనలు 19:14, మరియు కీర్తనలు 4:24లను పరిగణించండి.
2. మీ నేపథ్యములో బైబిల్ అధ్యయనము కొరకు ఏ అంశములు ఔచిత్యమైనవిగా ఉన్నాయి? కలిసి ఆలోచన చేసి, కొన్ని అంశముల జాబితాను సిద్ధపరచండి. తరువాత, ప్రతి అంశము కొరకు మీరు అధ్యయనం చేయగల బైబిల్ వచనములు, కథలు లేక వాక్యభాగములను చర్చించండి.

*దేవుని వాక్యమును పూర్ణ మనస్సుతో అధ్యయనం చేస్తూ మీ మనస్సును సిద్ధపరచుకోండి.*

1. వాక్యభాగమును అధ్యయనం చేయుటకు ఒక మార్గం OIA పద్ధతి (OIA=Observe, Interpret, Apply).
   a. **గమనించుట (Observe):** "వాక్యభాగము ఏమని చెబుతుంది?" పునరావృతమగు పదములు లేక ఆలోచనలు, ఆజ్ఞలు, వాగ్దానములు, లేక కారణం/పరిణామం వ్యాఖ్యల కొరకు చూడండి. ఈ వచనమును గురించి మీకు ఏ ప్రశ్నలు ఉన్నాయి? ఈ వాక్యభాగము మిమ్మును ఏ ఇతర వాక్యభాగములకు నడిపిస్తుంది? మీరు పెన్ను పేపరు తీసుకొని మీ ఆలోచనలను తలంపులను వ్రాయుటకు ఇది చక్కటి స్థలము.
   b. **వ్యాఖ్యానించుట:** "ఈ వాక్యభాగము అర్థం ఏమిటి?" వాక్యభాగ నేపథ్యమును పరిగణించండి. రచయిత ఏమి వ్రాశాడు? ఈ వాక్యభాగము ద్వారా దేవుడు ఏమి బోధిస్తున్నాడో పరిగణించండి. అధిక సమాచారము కొరకు వ్యాఖ్యానములను లేక ఇతర వనరులను సంప్రదించండి.
   c. **అనువర్తనము:** "ఇది ఏలా స్పందించుటకు దారి తీస్తుంది?" ఈ వాక్యభాగములో నుండి ఏ ఆలోచనలను మీరు జ్ఞాపకముంచుకోవాలనుకుంటున్నారు? ఈ వాక్యభాగములోని సత్యము మీ జీవితమును ఎలా మార్చగలదు?

మీ అధ్యయన సమాజములో, సామెతలు 27:17ను కలిసి అధ్యయనం చేస్తూ OIA పద్ధతిని అభ్యసించుటకు 15 నిమిషాలు కేటాయించండి.

2. ఒక వాక్యభాగములో పతన స్థితి మరియు విమోచన పరిష్కారమును గుర్తించుట ఒక వాక్యభాగమును అధ్యయనం చేయుటకు మరొక మార్గమైయున్నది:
    a. **పతనమైన స్థితి:** పతన స్థితిని అర్థం చేసుకొనుటకు, మనం ఇలా ప్రశ్నిస్తాము, "వాస్తవిక శ్రోతలు ఎదుర్కొన్న పాపపు స్థితి లేక పతనమైన లోకమును గురించి వాక్యభాగము నాకేమి చూపుతుంది?" దీనిని చర్చించిన తరువాత ఇలా ప్రశ్నించండి, "నా పాపమును గురించి లేక లోకము యొక్క పతన స్థితిని గురించి ఈ వాక్యభాగం ఏమి చెబుతుంది?"
    b. **విమోచన పరిష్కారం:** దేవుని విమోచన కార్యము మీద దృష్టిపెట్టుటకు, మనం ఇలా ప్రశ్నిస్తాము, "క్రీస్తునందు దేవుడిచ్చిన పరిష్కారం వైపుకు ఈ వాక్యభాగం ఎలా చూపుతుంది? యేసునందు ఆయన చేసిన కార్యము ద్వారా దేవుడు మన పాపమునకు లేక విరిగిన స్థితికి ఎలా జవాబిచ్చాడో పరిగణించండి. సిలువ సమస్తమును ఎలా మార్చుతుంది?

లూకా 10:38-42ను కలిసి చదవండి. ఈ వాక్యభాగములో ఉన్న పతన స్థితి మరియు విమోచన పరిష్కారమును చర్చించండి.

3. లేఖనమును అధ్యయనం చేయుటకు మీరు ఉపయోగించాలని కోరు మరొక విధానం ఉందా? దానిని మీ సమూహముకు తెలుపండి.

*మీ సమూహముతో దేవుని వాక్యమును పంచుటకు మీ పాఠమును సిద్ధపరచండి*

1. మీ అధ్యయన సమూహముతో క్రింది చిన్న సమూహ బైబిల్ అధ్యయన ఆకారమును చర్చించండి:
    a. **ఆరంభించండి:** మీ అంశములో సమూహము పాలుపంచుకొనునట్లు చేయుటకు ఒక విధానము ఆరంభించండి అను అంశమునకు ఆసక్తికరమైన ఉపోద్ఘాతమునిచ్చుట. మీ సమూహ ఇష్టతల ఆధారంగా అది తీవ్రమైనది కావచ్చు లేక వినోదవంతమైనది కావచ్చు. ఉదాహరణకు, మీరు సామెతలు 27:17ను అధ్యయనం చేస్తుంటే (పైనున్న 1వ ప్రశ్న నుండి), మీరు ఇలా ప్రశ్నించవచ్చు, "మీరు ఈ ప్రాజెక్టు మీద ఒంటరిగా పని చేస్తారా లేక ఒక భాగస్వామితో కలిసి పని చేస్తారా?" జవాబు ఇవ్వాలను కోరు ప్రతి ఒక్కరికి అవకాశం ఇవ్వండి.

b. **విశదీకరించండి:** మీరు వాక్యభాగమును అధ్యయనం చేయుదాని ఆధారంగా వాక్యభాగము ఏమి చెబుతుంది మరియు దాని అర్థం ఏమిటి అని సమూహము గమనించుటకు 8-10 ప్రశ్నలను సిద్ధపరచండి.

c. **అనువర్తించండి:** చివరిగా, ఈ వాక్యభాగము వారు ఎలా స్పందించునట్లు నడిపిస్తుందో సమూహ సభ్యులు చూచుటలో సహాయం చేయుటకు కొన్ని ప్రశ్నలతో ముగించండి. వారి ఆలోచనలను సమూహమంతటితో పంచుకొనుటకు వారిని ప్రోత్సహించండి. వారి లక్ష్యము, 1) ఈ వాక్యభాగము వారికి ఎలా అనుసంధానమైయున్నది, మరియు 2) అది వారు దేవుని ఆరాధించునట్లు ఎలా నడిపిస్తుంది అను రెండు విషయములను చూచుట అని గ్రహించుటలో వారికి సహాయం చేయండి.

ఈ ఆకారము మీ నేపథ్యములో పని చేస్తుందని మీరు భావిస్తున్నారా? ఎందుకు భావిస్తున్నారు లేక ఎందుకు భావించుట లేదు? లేని యెడల, మీ నేపథ్యములో అది పని చేయునట్లు మీరు ఎలాంటి మార్పులు చేస్తారో చర్చించండి.

2. ఇవి మార్టిన్ లూథర్ యొక్క *ఏ సింపుల్ వే టు ప్రే* నుండి అనువర్తించబడిన గొప్ప అనువర్తన ప్రశ్నలు:
    a. ఈ సత్యము వెలుగులో నేను ఏమి ఒప్పుకోవాలి?
    b. ఈ సత్యము వెలుగులో నేను ఏమి అడగాలి?
    c. దేవుని స్తుతించునట్లు ఈ సత్యము నన్ను ఎలా నడిపిస్తుంది?

ప్రతి బైబిల్ అధ్యయనమును మీరు ఏ పాపములు సరిచేసుకోవాలి అను ప్రశ్నతోగాక యేసునందు దేవుడు చేసిన కార్యము నిమిత్తం ఆయనను స్తుతించుటతో ముగించుట వలన ఎలాంటి మార్పు కలుగుతుంది?

## కార్యము చేయుటకు పిలుపు:

*మీ నేపథ్యములో మీ ఆత్మీయ అవసరతలకు అనుసంధానమగు వాక్యభాగమును లేక వచనమును జాగ్రత్తగా ఎంపిక చేసుకొని, చిన్న సమూహ బైబిల్ అధ్యయనమును వ్రాయండి.* ఆరంభ ప్రశ్న లేక కథను చేర్చండి, 8-10 విశదీకరణ ప్రశ్నలు, మరియు 3 లేక 4 అనువర్తన ప్రశ్నలను చేర్చండి.

**గుర్తింపు కొరకు అర్హత:**

కోర్సులో ***చర్చించిన అంశముల*** వెలుగులో మరియు ***గుర్తింపు అంశములకు*** అనుగుణమైన రీతిలో విద్యార్థి ***ఆచరణలో పెట్టుటకు పిలుపును*** సరిగా పూర్తి చేసిన పిమ్మట ఫౌండేషన్స్ సర్టిఫికేట్ లో భాగముగా థర్డ్ మిల్ ఇన్స్టిట్యూట్ ఈ గుర్తింపును అందించాలి.